పర్యావరణ పరిరక్షణకు కలిసికట్టుగా కృషి చేయాలి

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

మొక్క నాటుతున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, రైస్‌మిల్లర్లు

మిర్యాలగూడ, ఆగస్టు 20: పర్యావరణ పరిరక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 20వేల మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా కీర్తి రైస్ మిల్ ఆధ్వర్యంలో మంగళవారం 250 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో లక్ష మొక్కలను నాటి సంరక్షించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందులో భాగంగా రైస్‌మిల్లర్స్ ముందుకు వచ్చి మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేశ్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కీర్తి రైస్‌మిల్ యాజమాన్యం రేపాల అంతయ్య, పురుశోత్తం, చీదళ్ల చంద్రశేఖర్, శ్రీపతి రవికుమార్, రేపాల వెంకటేశ్, బండారు కుశలయ్య పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

మిర్యాలగూడ నియోజకవర్గంలో కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఎమ్మెల్యే బీఎల్ఆర్ అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లోవోల్టేజీ లేకుండా చూడాలని, రైతులకు 24 గంటలపాటు విద్యుత్ అందించేందుకు కృషి చేయాలన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే వీరేశం


బాధితుడికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, ఆగస్టు 20 : సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూర్, నార్కట్‌పల్లి, చిట్యాల, రామన్నపేట మండలాలకు చెందిన 214 లబ్ధిదారులకు మంజూరైన రూ.72 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో అనారోగ్యం బారిన పడి ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన బాధితులు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సీఎం సహాయనిధి సహాయపడుతుందన్నారు. కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, నకిరేకల్ పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం, నాయకులు పెద్ది చుక్కయ్య, గుడిపాటి లక్ష్మీనరసింహ, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, వెంకటేశ్వర్లు, మాద యాదగిరి, లింగస్వామి, నరేందర్ పాల్గొన్నారు.

రోడ్లపై వాహనాలు నిలిపితే చేస్తే చర్యలు

- వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రాజశేఖర్‌రెడ్డి

నీలగిరి, ఆగస్టు 20 : నల్లగొండ పట్టణంలో రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేకర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ప్రకాశంబజార్‌లోని దుకాణ దారులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే ప్రకాశం బజార్‌లో దుకాణాదారులు, తోపుడుబండ్ల వాళ్లు బాధ్యతాయుతంగా వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇష్టం వచ్చినట్లు ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలిపితే అత్యవసర సమయంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్ద చెరువు డీఎస్-2 తూము ద్వారా నీటి విడుదల

తూము నుంచి వస్తున్న నీటికి పూజలు చేస్తున్న రైతులు

త్రిపురారం, ఆగస్టు 20: మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలోని పెద్ద చెరువు డీఎస్-2 తూము ద్వారా మంగళవారం ఎన్నెస్పీ అధికారులు నీటిని విడుదల చేశారు. తూము ద్వారా నీటిని విడుదల చేసి రైతుల పంట పొలాలు కాపాడాలని కోరుతూ మాజీ ఎంపీటీసీ అంబటి రాము, రైతులు 15 రోజులుగా ఆందోళన చేపట్టారు. మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందించారు. దాంతో అధికారులు నీటిని విడుదల చేసినట్లు మాజీ ఎంపీటీసీ తెలిపారు. నీరు విడుదల కావడంతో రైతులు గంగమ్మతల్లికి పూజలు చేశారు. కార్యక్రమంలో అంబటి సోమయ్య, బహునూతల నరేందర్, బి.శ్రీనివాస్, రామయ్యయాదవ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న జోగ్ ఉత్సవాలు

జోగ్ ఉత్సవాల్లో బాబోజి

చందంపేట(నేరేడుగొమ్ము), ఆగస్టు 20 : శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఉమ్మడి చందంపేట మండలంలోని సర్కిల్‌తండా, గువ్వలగుట్ట, ఉస్మాన్ కుంట గ్రామాల్లో మంగళవారం జోగ్ ఉత్సవాలు నిర్వహించారు. బాబోజీ వాంకుణావత్ బిక్కునాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం నేరుట్లతండా, చౌటుట్లతండా, రేకులగడ్డ, యాపలపాయతండాలో జోగ్ ఉత్సవాలు కొనసాగనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

B.Ed ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది
పానుగోతు రవి, S/o. భద్రు, గ్రా॥ హేమ్లాతండ, మం॥ మేళ్ళచెర్వు, నాకుసంబంధించిన ఒరిజినల్ B.Ed. సర్టిఫికెట్ కోదాడ నుండి మేళ్ళచెర్వుకు బైకుపై నుండి వెళుతుండగా పోయినది. దొరికినవారు సంప్ర॥ 9848641524.

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | మిర్యాలపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | రామన్నపేట: 9182777638

వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- గురువారం వరకు జ్వర సర్వే పూర్తి
- వారంరోజుల్లో మొక్కల నాటింపు పూర్తి చేయాలి
- కలెక్టర్ సి. నారాయణరెడ్డి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు

నల్లగొండ, ఆగస్టు 20: భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు, గ్రామాల్లో ఎంపీడీఓలు ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కూలేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లల్లో ఎవరూ నివాసం ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్లు, పడిపోయిన, వంగిపోయిన విద్యుత్ స్తంభాల వద్ద హెచ్చరికలు ఏర్పాటు చేయాలన్నారు. పొంగిపొర్లుతున్న కల్వర్టులు, వాగులు, వంకల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులు పెట్టాలని సూచించారు. చెర్వులు, కుంటలు తెగిపోయే అవకాశం ఉంటే ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. తాగు నీరు కలుషితం కాకుండా చూడాలని, పారిశుధ్యంపై తగిన శ్రద్ధ వహించాలని ఆదేశించారు. గురువారం నాటికి జ్వర సర్వే పూర్తి చేయాలని, వన మహోత్సవం కింద ఆయా శాఖలకు ఇచ్చిన లక్ష్యాన్ని వారంరోజుల్లో పూర్తి చేయాలన్నారు. రుణమాఫీకి సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ధరణి సమస్యలు పరిష్కరిస్తున్నాం

పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ నారాయణరెడ్డి రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి తెలియచేశారు. మంగళవారం మంత్రి ఖమ్మం నుంచి సీఎస్ శాంతకుమారితో కలిసి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పలు అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండటంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు పూర్ణచంద్ర, శ్రీనివాస్, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

బాలల ఆశ్రయ కేంద్రాలు అనుమతి తీసుకోవాలి

- ఐసీడీఎస్ పీడీ సక్కుబాయి

నీలగిరి, ఆగస్టు 20 : జిల్లాలో బాలల సంరక్షణ కేంద్రాలు నిర్వహిస్తున్న వారు తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలని జిల్లా ఐసీడీఎస్ పీడీ బి.సక్కుబాయి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. అనుమతులు లేకుండా బాలల సంరక్షణ కేంద్రం, అనాథ శరణాలయం నిర్వహిస్తే చట్టప్రకారంగా వారికి సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ. లక్ష జరిమానా విధించనున్నట్లు తెలిపారు. వివరాలకు 08682293929 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

బీఆర్ఎస్ నాయకుడి మృతికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి సంతాపం

నందికొండ, ఆగస్టు 20 : నందికొండ పైలాన్‌కాలనీకి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు షేక్ చాంద్‌పాషా మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ఆయన ఇంటికి వెళ్లి చాంద్‌పాషా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కౌన్సిలర్ రమేశ్‌జీ, బీఆర్ఎస్ నాయకులు ముడావత్ లక్ష్మణ్‌నాయక్, గుజ్జుల కొండలు, చంద్రమౌళి, హలీం, మసీదు రాము, చిన్నీ, జిలానీ ఉన్నారు.

బంద్‌ను విజయవంతం చేయాలి : మాల మహానాడు

నందికొండ, ఆగస్టు 20 : ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఎస్టీ, ఎస్సీ కుల, ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు బుధవారం చేపడుతున్న భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని మాలమహానాడు నందికొండ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటి కోటేశ్వరరావు కోరారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కులాల, వర్గాల మధ్య చిచ్చు పెట్టడానికే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్టీ, ఎస్సీ వర్గీకరణ చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో మోదీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

ఐలాపురంలో వైద్యశిబిరం

మిర్యాలగూడ, ఆగస్టు 20: మండలంలోని ఐలాపురం గ్రామంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరాల బారిన పడిన ప్రజకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ షేక్ మోయిజ్ సిబ్బంది తేజావత్ ధర్మ, బాణావత్ కాంతమ్మ, సైదా, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

చిట్యాల, ఆగస్టు 20 : మండలంలోని చిన్నకాపర్తికి చెందిన లారీ డ్రైవర్ బొజ్జ శరత్ అనారోగ్యంతో బాధపడుతుండగా రామాంజనేయ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం అతడిని పరామర్శించారు. వైద్య ఖర్చుల కోసం రూ.10వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు లొడే సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పాకాల ఉపేందర్, కోశాధికారి పాలకూరి రాకేశ్, మెట్టు అచ్చాలు, వలిగొండ సత్యనారాణ, మెట్టు నాగశంకర్, నందిపాటి మహేశ్, ఒంగూరి మల్లేశ్, బాలరాజు పాల్గొన్నారు.

స్నేహితుడికి పూర్వ విద్యార్థుల సాయం

త్రిపురారం, ఆగస్టు 20 : మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన హుస్సేన్ కుమారుడు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అతడి స్నేహితులు (1995-96 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు) మంగళవారం హుస్సేన్‌ను పరామర్శించారు. తమవంతు సాయంగా రూ.23,500 అందించారు.

నాయకునితండాలో జ్వర సర్వే

తిరుమలగిరి(సాగర్), ఆగస్టు 20 : మండలంలోని నాయకుని తండాలో మంగళవారం పీహెచ్‌సీ సిబ్బంది ఫీవర్ సర్వే నిర్వహించారు. గ్రామంలో మొత్తం 350 ఇండ్లల్లోని 1,494 మందిని పరీక్షించామని, ఇందులో 15 మంది జ్వరంతో బాధపడుతుండగా వారికి మందులు అందించినట్లు వైద్యుడు రతన్‌స్టెఫీ తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ప్రమీల, ఆశా కార్యకర్తలు వెన్నెల, సంపూర్ణ, రమణ, అంగన్‌వాడీ టీచర్ విజయ పాల్గొన్నారు.

శాలిగౌరారం : అలుగు పోస్తున్న ఎన్జీ కొత్తపెల్లి చెరువు

కట్టంగూర్‌లో భారీ వర్షం

ఉధృతంగా ప్రవహిస్తున్న చిన్నవాగు

కట్టంగూర్, ఆగస్టు 20 : మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి 65వ జాతీయ రహదారిపై వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాగులు, వంకలు ప్రవహిస్తుండడంతో వరద నీరు చెరువులు, కుంటల్లోకి చేరుతున్నది. ఈ వర్షం మెట్ట పంటలకు మేలు చేసిందని రైతులు తెలిపారు. పత్తి చేలల్లో నీరు నిల్వడంతో తొలగించే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. కట్టంగూర్ పెద్ద చెరువులోకి వచ్చే చిన్నవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది.

మత్తడి దుంకుతున్న ఎన్జీ కొత్తపెల్లి చెరువు

శాలిగౌరారం : సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని ఎన్జీ కొత్తపెల్లి చెరువు పూర్తిగా నిండి మత్తడి దుంకుతున్నది. వేసవిలో పూర్తిగా ఎండిపోయిన చెరువు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా నిండింది. అలుగుద్వారా పారే నీరంతా దిగువన ఉన్న శాలిగౌరారం ప్రాజెక్టులోకి చేరుతోంది.

ఎడమ కాల్వలో గల్లంతైన బాలిక మృతదేహం లభ్యం

మిర్యాలగూడ (వేములపల్లి), ఆగస్టు 20: వేములపల్లి మండల కేంద్రంలోని సాగర్ ఎడమకాల్వలో సోమవారం గల్లంతైన పోతురాజు తేజశ్రీ (14) మృతదేహం మంగళవారం మండలంలోని శెట్టిపాలెం శివారులోగల బ్రిడ్జి వద్ద లభ్యమైనట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా కుసుమువారిగూడెం గ్రామానికి చెందిన తేజశ్రీ వేములపల్లిలోని ఎల్-14 వద్ద సాగర్ ఎడమకాల్వలో తల్లి, సోదరుడు, బంధువులతో కలిసి సోమవారం బట్టలు ఉతికేందుకు వచ్చింది. ప్రమాదవశాత్తు తేజశ్రీ కాలుజారి కాల్వలో పడిపోగా నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. ఆమెను కాపాడేందుకు ప్రయత్నం చేసినప్పటికీ సాధ్యం కాలేదు. పోలీసులు రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టారు. శెట్టిపాలెం గ్రామ శివారులోని బ్రిడ్జి వద్ద మృతదేహం తేలాడుతున్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని తేజశ్రీ మృతదేహాన్ని వెలికితీశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

- మండల వైద్యాధికారి సూర్యశిల్ప

గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్న వైద్యాధికారి సూర్యశిల్ప, క్లబ్ ప్రతినిధులు

శాలిగౌరారం, ఆగస్టు 20 : గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వారితో పాటు పుట్టే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని మండల వైద్యాధికారి సూర్యశిల్ప అన్నారు. శాలిగౌరారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పీహెచ్‌సీలో గర్భిణులకు పౌష్టికాహారం అందించారు. కార్యక్రమంలో దాతలు కక్కిరేణి నవీన్,జ్యోతి దంపతులతో పాటు క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు డెంకల సత్యనారాయణ, ప్రతినిధులు దునక వెంకన్న, మురారిశెట్టి కరుణాకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- షీటీమ్ ఎస్ఐ కోటేశ్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీమ్ ఎస్ఐ కోటేశ్

మిర్యాలగూడ, ఆగస్టు 20: విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని షీటీమ్ ఎస్ఐ ఆర్.కోటేశ్ సూచించారు. మంగళవారం పట్టణంలోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మిషన్ పరివర్తన్ కార్యక్రమంపై ఆయన అవగాహన కల్పించారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. షీటీం, డయల్ 100, పోక్సో చట్టం, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, ఎంవీ, ఎన్‌డీపీసీ, ర్యాగింగ్ నిషేధ చట్టంపై వివరించారు.

ప్రజాపాలన దరఖాస్తుల్లో తప్పులను సవరించుకోవాలి

- ఎంపీడీఓ విజయ్‌కుమార్

త్రిపురారం, ఆగస్టు 20: ప్రజాపాలన కార్యక్రమంలో ఉచిత కరెంట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు అందులో దొర్లిన తప్పులను సవరించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఎంపీడీఓ విజయ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరెంట్ మీటరు నంబర్ సక్రమంగా వేయకపోయినా, జీరో బిల్లు రాకపోయిన వారి కోసం ఎడిట్ ఆప్షన్ వచ్చిందని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తు రసీదు, కరెంట్ బిల్లుతోపాటు మొబైల్‌ఫోన్‌తో మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి సవరణ చేసుకోవాలని సూచించారు.

వైద్యురాలిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

కొండమల్లేపల్లి, ఆగస్టు 20 : కోల్‌కతాలో వైద్యురాలిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎన్‌హెచ్ ఆర్‌సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ పాషా డిమాండ్ చేశారు. మంగళవారం నల్లబ్యాడ్జీలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైద్య విద్యార్థులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో నరేశ్, సత్యనారాయణ, అల్తాఫ్, పెద్దిశెట్టి సత్యనారాయణ, బండి నరేశ్, ఆరీఫ్, సీఏ మల్లేశ్, గంజి యాదయ్య, రాజేశ్, బొజ్జ నాయక్, గార్లపాటి శ్రీనివాస్, యాదగిరి, తుకారం నాయక్, ముబ్బషిర్, ఖైసర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డీఎంహెచ్ఓ శ్రీనివాస్

రోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్న డీఎంహెచ్ఓ శ్రీనివాస్

నీలగిరి, ఆగస్టు 20 : ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సూచించారు. మంగళవారం పానగల్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతోపాటు, గర్భిణులతో మాట్లాడి వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 16 నుంచి ఫీవర్ సర్వే జరుగుతున్నందున వైరల్ ఫీవర్‌తో బాధపడే వారిని గుర్తించి వారికి వైద్య సేవలు అందించాలన్నారు. డెంగీ కేసులు పెరుగకుండా అవగాహన క్యాంపులు ఏర్పాటు చేయాలని, దోమల వ్యాప్తిని అరికట్టాలని ఆదేశించారు. గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పు చేయించుకునేలా ఆరోగ్య, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట డీటీసీఓ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, యూహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ రూపిక, సీఓ భిక్షం, ల్యాబ్ టెక్నీషియన్ సురేశ్, సైదమ్మ, సాఫ్ఇనర్స్ రాజేశ్వరి, రవీందర్, ఏఎన్ఎం శిరీష పాల్గొన్నారు.

చెరువులు నింపేందుకు రైతులు సహకరించాలి

- ఇరిగేషన్ అధికారులు

దాచారం వరదకాల్వను పరిశీలిస్తున్న అధికారులు

దామరచర్ల, ఆగస్టు 20: నాగార్జునసాగర్ ఎడమ కాల్వ పరిధిలోని వజీరాబాద్ మేజర్ కింది గ్రామాల చెరువులను నింపేందుకు గ్రామస్తులు, రైతులు సహకరించాలని ఇరిగేషన్ డీఈ జనార్ధన్ కోరారు. మండలంలోని రాజగట్టు వద్ద వజీరాబాద్ మేజర్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సాగర్ ఎడమ కాల్వకు విడుదల చేసిన నీటిని చెరువులు నింపేందుకు వాడుకోవాల్సి ఉందన్నారు. కానీ కాల్వ మొదట ఉన్న గ్రామాల రైతులు ఇష్టారాజ్యంగా నీటిని అక్రమంగా వాడుకుంటున్నారనీ, కాల్వలపై మైనర్ల, మేజర్ల తూముల షట్టర్లను ధ్వంసం చేస్తూ నీటిని వృథా చేస్తున్నారని తెలిపారు. మేజర్ చివరి గ్రామాలైన దామరచర్ల, నర్సాపురం, కల్లేపల్లి, వాడపల్లి, తాళ్లవీరప్పగూడెం చెరువుల్లో నీరు లేక తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. చెరువులు నింపిన తర్వాత రైతులు నీటిని వినియోగించుకోవాలన్నారు. ఆయన వెంట జేఈ నాగరాజు ఉన్నారు.

వరద కాల్వ పరిశీలన

మాడ్గులపల్లి : మండలంలోని దాచారం వద్ద వరదకాల్వను ఇరిగేషన్ ఈఈ గంగం శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. వరదకాల్వకు గండి పడడంతో కొద్ది రోజులుగా కిందకు నీటి విడుదల ఆలస్యమైందన్నారు. రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, సాగర్ జలాశయంలో పుష్కలంగా నీరు ఉన్నందున వరదకాల్వ పరిధిలో ఉన్న చెరువులను నింపడంతోపాటు చివరి భూములకు నీరందిస్తామన్నారు. ఆయన వెట డీఈ విఠలేశ్వర్, జేఈ జితేందర్ ఉన్నారు.

బత్తాయి తోటలను సందర్శించిన నాగ్‌పూర్ శాస్త్రవేత్తలు

బత్తాయి తోటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

నమస్తే తెలంగాణ, ఆగస్టు 20(నల్లగొండ ప్రతినిధి) : తిప్పర్తి మండలంలోని తిప్పలమ్మగూడెం, జొన్నగడ్డలవారిగూడెం గ్రామాల్లోని బత్తాయి తోటలను మంగళవారం నాగపూర్ శాస్త్రవేత్తలు, కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త బృందం పరిశీలించింది. గత నెల 8న నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచంద్రకు,11న ఉద్యానవన శాఖ కమిషనర్‌కు నల్లగొండ జిల్లా బత్తాయి బాధిత రైతుల బృందం పెట్టుకున్న అర్జీ మేరకు తిప్పర్తి, నిడమనూరు, గుర్రంపోడ్, నల్లగొండ మండలాల్లో రెండు రోజుల పాటు ఈ బృందం పర్యటించి బాధిత రైతుల బత్తాయి తోటలను పరిశీలించనుంది. తిప్పలమ్మగూడెం బత్తాయి రైతు గుర్రం మాధవరెడ్డి, జొన్నగడ్డలగూడెం రైతు భూపాల్‌రెడ్డి తోటలల్లో బృందం పరిశీలించడంతో పాటు ఆకులు, కాండం, కాయలు, భూసార పరీక్షల నిమిత్తం శాంపిల్స్ సేకరించారు. అనంతరం డాక్టర్ దర్శన్ కడం మీడియాతో మాట్లాడుతూ రైతుల తోటల్లో సమస్యను గుర్తించి శాంపుల్స్ సేకరించినట్లు తెలిపారు. వాటిని పరీక్షించి రైతులకు సూచనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నరేశ్, డాక్టర్ తిరుగున్నావెల్, డాక్టర్ కిరణ్‌కుమార్ డాక్టర్ వెంకటరమేశ్, డాక్టర్ సురేశ్ కుమార్‌రెడ్డి, జాయింట్ డైరెక్టర్ బాబు, ఉద్యానవన శాఖ అధికారి సాయిబాబా, హెచ్ఓలు ప్రవీణ్, అనంతరెడ్డి, మురళి, అధికారులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ సీఐ సుధాకర్ ఐజీ ఆఫీస్‌కు అటాచ్

నీలగిరి, ఆగస్టు 20: మిర్యాలగూడ వన్ టౌన్ సీఐ సుధాకర్‌ను ఐజీ ఆఫీస్‌కు అటాచ్ చేస్తూ జ